## 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 10 ఏప్రిల్, 2025 | పేజీలు : 06


## ఎస్‌హెచ్‌జిలకు బ్యాంక్ రుణాల్లో

# జిల్లాకు అవార్డు

* వరుసగా రెండోసారి
* ఇందిరా మహిళా శక్తి లక్ష్యసాధనలో రుణాలు కీలకం
* డిఆర్‌డీవో, సిబ్బందికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందన
* ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఎస్‌హెచ్‌జిలకు బ్యాంక్ లింకేజి రుణాలు అందించడంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ బాధ్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి లక్ష్య సాధనలో భాగంగా ఎస్‌హెచ్‌జిలకు బ్యాంక్ లింకేజి రుణాలు ఇప్పించిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు సిబ్బందిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించి, అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడారు. బ్యాంక్ లింకేజి ద్వారా స్వశక్తి సంఘ సభ్యులకు రుణాలు ఇప్పించడంతో వారు ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. జిల్లాలో బ్యాంక్ లింకేజి 2024,25 సంవత్సరానికి గాను లక్ష్యం 7969 సంఘాలు రూ.లు 533.73 కోట్లు కాగా 4376 సంఘాలు రూ.లు ఫైనాన్స్ రూ.లు 12.48 లక్షలు ఇవ్వడంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండడం వలన రాష్ట్ర స్థాయిలో జిల్లాకు అవార్డు వచ్చిందన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్, సీఈవో సెర్ప్ దివ్య దేవరాజన్ నుండి డిఆర్‌డివో అదనపు డిఆర్‌డిఓ, డిపిఎం, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ సరిత స్వీకరించారని తెలిపారు.

### 99.74 శాతం రికవరీ

బ్యాంక్ లింకేజి రికవరీ 99.74 శాతం రాష్ట్రంలో జిల్లా రెండవ స్థానంలో ఉందని, 2023,24 ఆర్థిక సంవత్సరంలో కూడా లక్ష్య సాధనలో భాగంగా బ్యాంక్ లింకేజి 106 శాతం సాధించినందుకు గాను జిల్లాకు అవార్డు ఇచ్చారని, ఎస్‌హెచ్‌జిలకు ఎంటర్‌ప్రైజెస్ గ్రౌండింగ్ 100శాతం చేశారని కలెక్టర్ వెల్లడించారు.

### రుణాలతో ఆర్థిక ప్రగతి

మహిళా సంఘాల బాధ్యులు జిల్లాలో బ్యాంక్ లింకేజి ద్వారా రుణం తీసుకుని నూనె మిల్లులు, బిర్యాని పాయింట్స్, టిఫిన్ సెంటర్, పచ్చళ్లు, మిల్లెట్స్ పిండి, లడ్డు ఇతర పదార్థాలు, కిరాణం దుకాణాలు, బ్యూటీ పార్లర్లు, సారీ సెంటర్స్, జిరాక్స్ సెంటర్స్, క్యాంటీన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, డైరీ ఉత్పత్తులు, గేదేల పెంపకం, వివిధ రకాల ఆదాయాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆర్థిక ప్రగతి సాధిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం కూడా ఇందిరా మహిళా శక్తి లక్ష్యం ఈ 2025,26 సంవత్సరం డిసెంబర్‌లోపుపూర్తి చేసి రాష్ట్రంలోజిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి శేషాద్రి,అదనపు అధికారి శ్రీనివాస్, డిపిఎంలు, సిసిలు, జిల్లా సమాఖ్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో 9 మంది ఎంపిక



**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్‌లోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పీజీ కళాశాలలో గత నెలలో నిర్వహించిన మెడికో హెల్త్ కేర్ సొల్యూషన్స్ కంపెనీకి 9 మంది విద్యార్థినులు ఎంపికయ్యారని కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్బంగా విద్యార్థినులు నాగలక్ష్మి, వైశిత, గౌతమి, సాయి కీర్తన, హరిణి, సింధూజ, శ్రీ లాస్య, అస్రామహవీష్, షేకి షిరీన్‌లను అభినందించారు. కరెస్పాండెంట్ రవీం దర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించిన వివిధ రకాల నైపుణ్య కార్యక్రమాలను తమ విద్యార్థినులు ట్రైనీ ఇన్ రెవెన్యూ మేనేజ్‌మెంట్ ప్రాసెస్ అసోసియేట్స్‌గా ఎంపిక అవడానికి ఉపయోగపడ్డాయని, హెల్త్ కేర్ సొల్యూషన్స్‌లో ఉద్యోగం రావాలంటే కమ్యూనికేషన్స్ స్కిల్స్ మీద పట్టు చాలా అవసరమన్నారు. దాంతో పాటుగా అకౌంటింగ్ నాలెడ్జ్ అవసరమని, కళాశాలలో అన్ని రకాల ఉద్యోగాలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు ఉద్యోగ సాధనకు తోడ్పడిందని తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలలకు తొత్తుగా వ్యవహరిస్తున్న డిఇఒను సస్పెండ్ చేయాలి

ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్




వివరాలు మెయిన్‌లో...

## అంగన్‌వాడీలలో, ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలి

* బడిబాట, అంగన్‌వాడీ బాట నిర్వహించాలి
* పది ఫెయిల అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
* జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



వివరాలు మెయిన్‌లో...

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు

జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్:** తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని, ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాల శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనికిగాను అభ్యర్థులు ఇంటర్లో కనీసం 60 శాతం మార్కులతో (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) ఉండాలని, ఐటిఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్), డిప్లొమా (సివిల్), బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత కలిగి ఉండాలన్నారు. ఈ దరఖాస్తులను ఈ నెల 5 నుండి 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా రూ. 100లు చెల్లించి దరఖాస్తులను పొందవచ్చన్నారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదలైన నోటిఫికేషన్ లో మరింత సమాచారం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.



# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి మీద రెడ్ క్రాస్ సింబల్



ప్రజా పక్షం/వేములవాడ: ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా యుద్ధమేఘాలు కమ్ముకున్నవేల ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల మీద పన్నెండు అడుగుల పొడవు వెడల్పు తెలుపు రంగు మీద నాలుగు అడుగుల ఎరుపు రంగులో రెడ్ క్రాస్ గుర్తు వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి భవనం మీద వేశారు. యుద్ధ సమయంలో అత్యవసర వైద్య సేవలు అందించే ఆసుపత్రుల మీద దాడులు చేయకూడదనే జెనీవాలో కుదుర్చుకున్న అంతర్జాతీయ యుద్ధ నియమాల్లో భాగంగా ఈ విధమైన గుర్తు వేయడం జరిగిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య తెలియజేశారు.

# గీత కార్మికుల ఈత, తాటి చెట్లు దగ్ధం



ప్రజాపక్షం/ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం రామలక్ష్మణపల్లె గ్రామ శివారు ప్రాంతంలో ఎల్లమ్మ గుడి దగ్గర శుక్రవారం రైతులు పొలంలో వరి కొయ్యకాలుకు నిప్పు పెడుతుండగా ప్రమాదవశాత్తు గీత కార్మికుల తాటి, ఈత వనాలు అంటుకుని దాదాపు 300 తాటి, ఈత చెట్లు కాలిపోయినట్లు గీత కార్మికులు తెలిపారు. తమ వృత్తి పరంగా జీవనోపాధి కోల్పోయామని, పనిముట్లు కూడా కాలి బూడిద అయ్యాయని గౌడ సంఘం అధ్యక్షులు బైరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వం గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బైరి శ్రీనివాస్ గౌడ్, బండి లక్ష్మణ్ గౌడ్, పొట్టి నర్సాగౌడ్, పొట్టి అంజా గౌడ్, భాస్కర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రాములు గౌడ్, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

# స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్ అంశాలపై చర్చ




ప్రజాపక్షం/సారంగపూర్ :జగిత్యాల జిల్లా సారంగపూర్ మండల కేంద్రంలోని షేర్స్ ఎద్యుకేషన్ శాఖ ఆధ్వర్యంలో జాగృతి మండల సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఎపిఎంపీవో చౌదారం గంగాధర్ మాట్లాడుతూ మార్కెటింగ్ ఎస్‌హెచ్‌జి ప్రొడక్ట్స్ స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్ మొదలగు అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎంతవో బి కిషోర్ , ఏపిఎం రాజయ్య పాల్గొన్నారు.

# సుజాతపై చర్యలు తీసుకోవాలని విసికి ఫిర్యాదు



ప్రజాపక్షం/కొత్తపల్లి : శాతవాహన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సూరెపల్లి సుజాతపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శాతవాహన ఉపకులపతికి విద్యార్థులు ఫిర్యాదు చేశారు. సామాజిక మాధ్యమాల వేదికగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఉమేష్‌కుమార్‌ను న్యాయ విద్యార్థుల బృందం కలిసి ఫిర్యాదు చేశారు. న్యాయ విద్యార్థి జేఏసీ నాయకులు సముద్రాల రాజేందర్ మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్‌లోని పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబాలు శోక సముద్రంలో ఉన్న తరుణంలో యావత్తు ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదులకు తగిన శాస్తి జరుగుతున్న తరుణంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన కళాశాల ప్రిన్సిపాల్ ఇలా వ్యంగ్యంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌పై ఉగ్రవాదానికి ఊతమిచ్చే విధంగా సందేశమిచ్చారని ఖండించారు. వెంటనే ఆమెను ఉద్యోగం నుంచి, ఉన్నత విద్యా మండలి సభ్యురాలి పదవి నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయ విద్యార్థులు సముద్రాల రాజేందర్, వేముల అనిల్ కుమార్, న్యాతను నరేష్, పయ్యావుల శివకుమార్ తదితరులున్నారు.

# లైఫ్ సర్టిఫికెట్‌లు ఇవ్వక ఆగిన సింగరేణి పెన్షన్‌లు



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, కొత్తగూడెం రీజియన్ పరిధిలో సింగరేణి లో పని చేసి దిగి పోయిన కార్మికులు లైఫ్ సర్టిఫికెట్ లు ఇవ్వక పోవడం వల్ల 1818 మంది పెన్షన్ దారులకు సింగరేణి పెన్షన్ ఆగిపోయిందని, సి.ఎం.పి.ఎఫ్ అధికారులు సంబంధించిన పెన్షన్ దారులకు లైఫ్ సర్టిఫికెట్ లు పొందే విధంగా తగు ప్రకటన చేసి పెన్షన్ ను తీసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పని చేసి దిగిపోయిన ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం1998 ప్రకారం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ వారు గత సంవత్సరం మార్చి 8వ తేదీ నుంచి కనీస పెన్షన్ రూ.1000 చెల్లిస్తున్నారని ఆయన అన్నారు. సమాచా ర హక్కు చట్టం2005 అనుసరించి గోదావరి ఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజినల్ కమిషనర్, కొత్త గూడెం రీజినల్ కమిషనర్ లకు లేఖలు వ్రాయడం జరిగిందని, అందుకు కొత్తగూడెం సీఎంపిఎఫ్ ప్రజా సమాచార అధికారి పంపిన లేఖలో కొత్తగూడెం సీఎంపిఎఫ్ రీజియన్ పరిధిలో 2134 మందికి కనీస పెన్షన్ రూ.1000, చెల్లిస్తున్నారని, కొత్తగూడెం సీఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నుండి 18,111 మంది కోల్ పెన్షన్ పొందుతున్నారని, ప్రతి నెల పెన్షన్ దారులకు రూ.20,06,15,726 చెల్లిస్తున్నారని, 1818 మంది పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించక పోవడంతో వారి పెన్షన్ నిలిచిపోయిందని వారిచ్చిన సమాచారం లో పేర్కొన్నారని ఆయన తెలిపారు. ఇట్టి సమాచారం ఇచ్చిన కోల్ మైన్స్ ప్రావిడెంట్ కొత్తగూడెం అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. లైఫ్ సర్టిఫికెట్ లు సమర్పించని 1818 మంది పెన్షన్ దారులు ఆన్ లైన్ లో జీవన్ ప్రమాణ్ పత్రాన్ని సి.ఎం.పి.ఎఫ్ అధికారుల కు సమర్పించి పెన్షన్ పొందాలని ఆయన సూచించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సరోజన సదయ్య కూతురు సింధుజ అనిల్ వివాహం శుక్రవారం జరిపించగా ఈ వివాహ మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య తోపాటు కాంగ్రెస్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు తాటిపాముల శంకర్, మాజీ వార్డు సభ్యుడు ఆకోజు అశోక్ చారి,మండల రవీందర్,గట్టు సదయ్య, తోడేటి శశి కుమార్ గౌడ్,లక్కాకుల రాజయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు

జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : నిరుపేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకే ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ వార్డు 1 ఎస్‌సి. కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలోని లబ్ధిదారుడి ఇంటిని పరిశీలించి, లబ్ధిదారుడి ఆదాయం, కుటుంబ నేపథ్యం, రేషన్ కార్డు వంటి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, అనర్హుల పేర్లు జాబితాలో ఉన్నట్లయితే విచారించి వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అర్హులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేస్తుందని, ఈ నేపథ్యంలో జాబితాలో గల పేర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 22న హిందూ ఏక్తాయాత్ర



ప్రజాపక్షం/రామడుగు: కరీంనగర్‌లో 22న నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్రను విజయ వంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో సంబంధిత వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్, మండల ఉపాధ్యక్షుడు అంబటి నర్సింగారావు, కళ్లెం శివ, కారుపాకల అంజిబాబు, బద్దం లక్ష్మారెడ్డి, జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం, సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్, జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యుడు ఎడవెల్లిరాం, మండల ఓబిసి మోర్చా అధ్యక్షుడు బొమ్మకంటి భాస్కర్‌చారి, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, మండల కార్యదర్శి సిరిసిల్ల మదన్ మోహన్, బూత్ కమిటీ అధ్యక్షుడు రాగం కనకయ్య, ఉత్తేమ్ కనుకరాజ్, వేముల శ్రీనివాస్, నాగిలచ్చయ్య, మంద రాజశేఖర్, కత్తి సాయి తదితరులున్నారు.

# గొర్రెల పెంపకం దారుల సంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





ప్రజాపక్షం/హుజురాబాద్ : కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా చేపూరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా సల్వాల రాకేష్, ఉపాధ్యక్షునిగా బాసవేన సమ్మయ్య, ఇన్‌చార్జిగా బాసవేన రాజయ్య, డైరెక్టర్లుగా కుక్కల కిష్టయ్య, వంగపల్ల కొమురమ్మ, చేపూరి మల్లమ్మ, బాసవేన ఐలమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను గ్రామస్థులు అభినందించారు.

# పదోన్నతులు బాధ్యతను పెంచుతాయి

పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్



ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి : పదోన్నతులు బాధ్యతను మరింత పెంచుతాయని పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ గౌస్‌కు ఎఎస్‌ఐగా ప్రమోషన్ పొందిన సందర్భంగా బ్యాడ్జిని పెట్టి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా ప్రమోషన్ పొందిన మహ్మద్ గౌస్ ను అభినందించారు. పోలీస్ స్టేషన్ కు వివిధ సమస్యలపై వచ్చే ప్రజల సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసే పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఏఎస్ఐ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ తన విధులను అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

# భారత జవాన్లకు వందనాలు

ప్రెస్ క్లబ్ (ఐజేయు) వేములవాడ




**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ ఐజేయు ఆధ్వర్యంలో శుక్రవారం ఆపరేషన్ సింధూర్, విజయవంతం కావడంతో జవాన్లకు వందనాలు అంటూ అంబేద్కర్ విగ్రహం నుండి రాజన్న ఆలయం వరకు ర్యాలీ నిర్వహించి భారత్ జవాన్లకు మద్దతుగా ఉంటామని, పాకిస్తాన్ ఉగ్రవాదులు పహెల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన అమానుష దాడిని ఎదిరించిన వీర జవాన్లు ఇప్పుడు పాకిస్తాన్ చేస్తున్న భారత పౌరుల పైన జరుపుతున్న కాల్పులను, వైమానిక దాడులను సమర్ధవంతంగా ఎదుర్కొని బుద్ధి చెబుతుందని భారత దేశ ప్రజలందరూ సైన్యానికి అండగా ఉంటామని మొక్తకరంతో తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మణ్ మాట్లాడుతూ భారత త్రివిధ దళాధిపతులు సరైన సమయంలో పాక్ ఉగ్ర చర్యలను తీపి కొట్టగలిగారని అన్నారు. ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు హింగె శ్రీనివాస్ మాట్లాడుతూ టూరిస్టులుగా వెళ్లిన అమాయకులపై ఉగ్రదాడి జరిపి అమానుషంగా ప్రవర్తించిన ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఆపరేషన్స్ సింధూర్ చేసిందని అన్నారు. బాబు యాదవ్ మాట్లాడుతూ భారత సైన్యం సహనంగా ఉండడంతో పాకిస్తాన్ ఉగ్రవాదులు భారత్ ను తక్కువ అంచనా వేశారని భారత వీర సైనికుల పోరాట ప్రతిమ పాకిస్తాన్ కి తెలిసిందని ఇప్పటికైనా పాకిస్తాన్ భారత్ కు శత్రువులైన ఉగ్రవాదులను అప్పగించి యుద్ధాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో భారత్ లోని ప్రతి ఇంటి నుండి సైనికులుగా బయలుదేరి పాకిస్థాన్ లేకుండా చేస్తారని అన్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులు రేగుల దేవేందర్ మాట్లాడుతూ వేములవాడ ప్రెస్ క్లబ్ ఐ జి యు ఆధ్వర్యంలో భారత సైన్యానికి మీడియా అండగా ఉంటుందని మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి ప్రశాంత్, కోశాధికారి మద్దిరాల నరేష్, సహాయ కార్యదర్శి దూలం సంపత్, కార్యవర్గ సభ్యులు మ్యాన శ్రీనివాస్, గడీల ప్రవీణ్, గుడిసె కిషన్, క్లబ్ సభ్యులు రాపల్లి శ్రీనివాస్, కిషన్, జనార్ధన్, జోగ్రీగల రవి, మెండే పర్శ రాములు, లాలా చంద్రశేఖర్, కలీం పాషా, మన్నాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గొంగళ్ల రవికుమార్, తుపుకారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపేవారికి కౌన్సిలింగ్





**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత పది రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా మరోసారి మద్యం తాగి వాహనాలు నడపకుండా ఉండేందుకు తనిఖీల్లో పట్టుబడిన వారి చేత ప్రమాణం చేయించి అనంతరం వారికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీ.ఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపిన 100మందికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి కావద్దని వాహనదారులకు సూచించారు. మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ పదే పదే పట్టుబడినా వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. కౌన్సిలింగ్ అనంతరం పట్టుబడిన వారినీ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రాజుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అటవీ శాఖ కార్యలయం ఎదుట నిరసన



**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లాలోని బీర్‌పూర్ గ్రామానికి చెందిన సలికె మురళి జగిత్యాల జిల్లా అటవిశాఖ కార్యలయం ముందు వినతి పత్రం పట్టుకొని నిరసన వ్యక్తం చేశాడు. బీర్‌పూర్ గ్రామానికి చెందిన కొంతమంది ఫారెస్టు అధికారులతో మమేకంతో ఉండి సుమారు 30 ఎకరాల భూమి సాగు చేస్తున్నారని ప్రతి నిత్యం అటవి అధికా రులు వచ్చి చూస్తు వెళ్తున్నారే తప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపో వడం లేదన్నారు. ఫారెస్టు అధికారులకు అనుకూలం ఉంటే ఏమైనా చేయవచ్చని బీర్‌పూర్ మండల ఫారెస్టు అధికారుల తీరు వెల్లడవుతుంది.మురళి రెండుసార్లు జగిత్యాల జిల్లా ఫారెస్టు అధికారు లకు ధరఖాస్తు ఇచ్చిన ఎలాంటి చర్యలు లేవని ఇకనైనా స్పంది స్తారా అంటూ ప్రజలు మాటలు కోరారు.

## ఎడిటర్ ఇంట్లో సోదాలు పత్రికా స్వేచ్ఛకు భంగమే




* జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య.
* సిరిసిల్ల ప్రెస్ క్లబ్ సీనియర్ పాత్రికేయులు.
* నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ.
* ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేత

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల ప్రతినిధి :** సాక్షి తెలుగు దిన పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంట్లో సెర్చ్ వారెంట్ లేకుండా ఏపి పోలీసులు విజయవాడలో సోదాలు చేయడం పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగిం చినట్లే అని సిరిసిల్ల సీనియర్ పాత్రికేయులు అన్నారు. శుక్రవారం ధనుంజయ్ రెడ్డి ఇంట్లో ఏపి పోలీసులు సోదాలు చేయడాన్ని ఖండిస్తూ ప్రెస్‌క్లబ్ నుండి సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయం వరకు సిరిసిల్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ ఆధ్వర్యంలో పాత్రికేయులు నల్ల బ్యాడ్జీని ధరించి నిరసన ర్యాలీ చేపట్టి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అన్నారు. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని ఖండించారు. జర్నలిస్టులపై దాడులను పత్రికా లోకం చూస్తు సహించబోదని, ప్రభుత్వాలు ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్, ప్రధాన కార్యదర్శి ఆడెపు మహేందర్, ఉపాధ్యాక్షులు బొడ్డు పర్శరాములు, సీనియర్ పాత్రికేయులు కరుణాల భద్రాచలం, టివి నారాయణ, ఊరడి మల్లిఖా ర్జున్, రాపెల్లి సంతోష్, కాంబోజి ముత్యం, కాయితి బాలు, లక్ష్మణ్, పాలమాకుల శేఖర్, ప్రవీణ్, చిలుక సత్యనారాయణ, ప్రెస్‌క్లబ్ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 17లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు

* జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసు కోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుండి తెలంగాణ అకాడెమి ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుండి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీ సేవా కేంద్రాలలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్‌లో గణితంలో 60 శాతం మార్కులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్స్‌మెన్(సివిల్), డిప్లమా (సివిల్), బీటెక్(సివిల్) లేదా సమానమైన అర్హత గల వారు దరఖాస్తు చేసుకో వచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో ( మే 26 నుండి జూలై 26) శిక్షణ ఇస్తా మని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు, బిసి అభ్యర్థులు 5000రూ.లు చెల్లించాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## వ్యవసాయ పద్ధతులపై అవగాహన



**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లాలోని బీర్‌పూర్ మండలంలో రైతు మార్కెట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో భాగంగాడా.శ్రీనివాస్‌నాయక్, డా.సాధ్వి మండల వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.శాస్త్రవేత్తలు మాట్లాడుతూ తక్కువ యూరియా ద్వారా సాగు ఖర్చులను తగ్గించడం అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం ద్వారా నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడటం, పంట మార్పిడి ద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందడం, పంటకువాడే వనరుల రశీదులను భద్రపరచడం, కష్టకాలంలోనష్టపరిహారాన్ని పొందుతామన్నారు. సాగు నీటిని ఆదాచేయడం , అంతేకాకుండావివిధ పంటల రకాలు, మోబైల్ యాప్స్ , పంటలను రక్షించుకోవడం , వివిధ పంటలో వాడే రసాయన మందులు మరియు పిచికారి చేసేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు.

## తహసీల్దార్‌ను కలిసిన నాయకులు



**ప్రజాపక్షం/సారంగపూర్:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండల తహసీల్దార్ వహీదుద్దీన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగాకలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కొంద్ర రామచంద్రారెడ్డి, సత్యనారాయణరెడ్డి, అప్పం స్వామి, తోడేటి జనార్ధన్‌గౌడ్, మైపాల్‌రెడ్డి, బేర మహేష్, ఆర్ఐ వెంకటేషం తదితరులు ఉన్నారు.

## ముందస్తు అడ్మిషన్ చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

* ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి
* ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్



**ప్రజాపక్షం/ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** అనుమతులు లేకుండా ముందస్తు అడ్మిషన్ చేస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. జిల్లాలో రోజు రోజుకు ప్రయివేట్, కార్పోరేట్ పాఠశాలలు కనీసం అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టకొస్తున్నాయని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి పర్మిషన్ లేని పాఠశాలలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. జిల్లాలో ప్రయివేట్ కార్పోరేట్ పాఠశాలలు సిబిఎస్ఈ, ఇంటర్నేషనల్, ఒలంపి యాడ్, ఐఐటి, జెఈఈ, లీడ్ అనే తోక పేర్లతో అనుమతి లేకుండా అడ్మిషన్లు చేస్తున్న పరిస్థితి ఉందని, తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి పర్మిషన్ లేని పాఠశాలను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, జిల్లా ఉపాధ్యాక్షులు జూలపల్లి మనోజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్, శివ, నాయకులు శ్రీధర్, రాబిన్ సన్, సాయి పాల్గొన్నారు.

# ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో శ్రావణికి కాంస్య పతకం



**ప్రజాపక్షం/ధర్మపురి :** ఏషియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ధర్మపురి మండలానికి చెందిన భూక్య శ్రావణి మొత్తం 270 కేజిల బరువునెత్తి కాంస్య పతకం సాధించింది. ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్‌లో శుక్రవారం నిర్వహించిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ పోటీలో భారత దేశానికి ప్రాతినిథ్యం వహిస్తూ శ్రావణి 52కేజిల విభాగంలో పోటీ పడి స్క్వాడ్‌లో 105, బెంచ్ ప్రెస్‌లో 50 కేజిలు, డేట్ లిఫ్ట్‌లో 115 కిలోలు మొత్తంగా 270 కేజిల బరువునెత్తి బ్రాంచ్ మెడల్ సాధించింది. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నక్కలపేట గ్రామానికి చెందిన భూక్య శ్రావణి మగ్గిడి ఆదర్శ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది. అంతర్జాతీయ క్రీడాకారిణిలతో పోటీ పడి పతకం సాధించిన శ్రావణిని కళాశాల ప్రిన్సిపాల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ మహేష్, పీడి తమ్మిడి రాజేందర్‌తో పాటు అధ్యాపకుల బృందం అభినందించారు.

# ఆపరేషన్ సిందూర్‌పై హర్షం



**ప్రజాపక్షం/సారంగపూర్ :** పహల్గం ఉగ్రదాడికి ప్రతి చర్యగా భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్‌కు మద్దతు పలుకుతూ హాట్సాప్ సింధూర్ అంటూ తమ హర్షాన్ని ప్రకటించారు. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలంలోని పెంబట్ల, రంగపేట, లక్ష్మీదేవిపల్లి, బట్టపెల్లి, గ్రామంలో పనికి వచ్చిన ఉపాధి కూలీలు పహల్గం దాడిలో మరణించిన భారతీయుల మృతికి శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ అమాయకులైన యాత్రికులపై పాకిస్తాన్ దాడి చేయడం సిగ్గు చేటని అన్నారు. దీనికి ప్రతికార చర్యగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కోట్లాది భారతీయులను ఆనందంలో ముంచివేసిందన్నారు. భారత్ జోలికి వస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోల జమునశ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి రాజన్న, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు తేలు రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామడుగు రవి, నాయకులు ప్రేమనందం, పాంపర్తి రంజిత్, బేర మహేష్, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు రాజు, మల్లేశం, రవీంధర్ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/జగిత్యాటౌన్ :** జగిత్యాల జిల్లా లోని ధన్వంతరి ఆలయంలో సుప్రభాత సేవ, నిత్య అభిషేకము చేశారు. ఆపరేషన్ సింధూర్‌లో ధైర్యంగా పోరాడాతున్న భారత సైన్యానికి మద్దతుగా నేడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులుగా డాక్టర్ బోగ శ్రావణిచే లక్కి డిప్ డ్రా 5 గురు మాతలను ఎంపిక చేసి వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా భోగ శ్రావణి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం జరుగుచున్న కుంకుమపూజలో అందరు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. తదుపరి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ పౌండర్అండ్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, అధ్యక్షులు పాల్తెపు శంకర్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ల శంకర్ సామాజిక కార్యర్త తావుటు రాంచంద్రం, ఉపాధ్యక్షులు డాక్టర్ గుడిసె వెంకటరాజం, గౌరవాధ్యక్షులు నాయికి విద్యాసాగర్‌రావు , ఆర్గనైజింగ్ సెక్రటరి వోడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర్, ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు, చిలుక ముక్కు విష్ణు, మహిళ సమితి సభ్యులు వోడ్నాల లత, వడ్లగట్ల స్వాతి, పాల్తెపు అరుణ, భారతాల గీత, జయశ్రీ, అన్నపూర్ణ , భారతి, లత, పెద్ది శ్రీనివాస్, రమణయ్య, నాగేశ్వర్, రాజు, రవి, మదన్ పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపులను సందర్శించిన మండల విద్యాధికారి



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** ఈ నెల రెండవ తారీఖు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం, గోధూర్ నందు ప్రారంభమైన సమ్మర్‌క్యాంపులను మండల విద్యాధికారి మధు సందర్శించారు. విద్యార్థులకు నేర్పిస్తున్నటువంటి యోగా, ఎక్సర్ సైజ్, స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్ మ్యాథ్స్ గురించి వివరించారు. అదే విధంగా సమ్మర్ క్యాంపులను మండలంలోని 6 నుండి 9వ తరగతి చదువుతున్న అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపులో విద్యార్థులకు నోట్ బుక్, పెన్, స్నాక్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మర్ క్యాంప్ ఇంచార్జీ రవీందర్, రాజేందర్, ఉపాధ్యాయులు చిన్నయ్య, నర్సయ్య, ప్రేమ్, అశోక్, రఘు, కృష్ణం రాజు పాల్గొన్నారు.

# సజావుగా ధాన్యం కొనుగోలు

- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస,బాలపెల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని,కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు మిల్లులకు పంపుతున్నామని, రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలనిజిల్లా కలెక్టర్ అన్నారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న తార్పలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు, రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని, ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సంబధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని తదితర వివరాలను జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాల రూరల్ మండల తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహ నవరాత్రోత్సవాలు



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్య క్షేత్రంలోని శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న స్వామివారి నవరాత్రోత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా ఉత్సవాలలో 7వ రోజైనా శుక్రవారం ఉద యం నుండి స్వామివారికి విశేష పూజలు, రుద్రాభిషేక పూజలు, సప్త హారతులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నకూటోత్సవం సందర్భంగా పులిహోరా, దద్దోజనం, పండ్లు, బజ్జీలు తదితర వాటితో మహా నివేదన జరిపారు. సాయంత్రం వేళలో పల్లవోత్సవం, వసంతోత్సవంలో భాగంగా వివిధ రకాల పండ్ల రసాలతో స్వామివారలకు అభిషేకించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు స్థానిక వ్యాపారి కొండ రవీందర్ భవానీ దంపతులు చల్లటి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు మహేందర్, వెంకటేష్, పోచయ్య, గణేష్, రవీందర్, పవన్, మల్లేష్, శ్రీధర్, సాయి కిరణ్, తిరుపతి, సౌజన్య, వేద పండితులు రమేష్ శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మ, అర్చకులు నేరేళ్ల శ్రీనివాసాచార్యులు, నంబి శ్రీనివాసాచార్యులు, రమణయ్య, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సైనిక చర్యలకు సంపూర్ణ మద్దతు

* ప్రభుత్వ విప్ లక్ష్మ ణ్ కుమార్




**ప్రజాపక్షం /ధర్మపురి :** జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో అమాయకులను కాల్చి చంపిన తీవ్ర వాదులకు తగిన గుణపాఠం చెబుతూ భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ సైనిక చర్యలకు రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ తెలిపారు. ఆపరేషన్ సింధూర్ చర్యల నేపథ్యంలో భారత దేశ సైన్యానికి సంఘీభావం తెలుపుతూ జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో శుక్రవారం పార్టీలకతీతంగా చేపట్టిన ర్యాలీలో అడ్లూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందీ చౌక్ నుండి గాంధీ చౌక్ వరకు వందలాది మందితో సంఘీభావ ర్యాలీ జరిపిన అనంతరం విప్ లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడారు. పహల్గాంలో అమాయక పర్యాటకులను అతి దారుణంగా కాల్చి చంపిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ భారత్ చేపట్టిన సైనిక చర్యలకు ఏఐసిసి అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని చెప్పారు. తీవ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు తగిన గుణపాఠం చెప్పేలా సైన్యం తీసుకుంటున్న చర్యలకు దేశంలోని 140 కోట్ల ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, యువత పాల్గొన్నారు.

# భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ఆపరేషన్ సింధూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా ఏఎంసి చైర్మన్ బీమా సంతోష్ ,ఎంపివో సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో గల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గాం లో ఉగ్రవాదులు చేసిన దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ నిర్వహించి పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలను సర్వనాశనం చేసిన భారత సైనికుల సహసాన్ని అభినందించారు.భారత సైనిక దళాలు ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్ పాక్ అక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలను విజయవంతంగా ధ్వంసం చేసిన నేపథ్యంలో వారికి భారతీయులు ప్రతి ఒక్కరు మద్దతు తెలుపాలన్నారు .ఇండియా పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో భారత సైన్యానికి,భారత భూభాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని,ఈ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ తమ్మల శాంతయ్య,పూజారి రాజేందర్ ,మాజీ ఎంపీటీసీ భీమ సత్తన్న,దుర్గం చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పక్కదారి

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ నాణ్యమైన సన్న బియ్యం రేషన్ ద్వారా అందించాలనే ఉద్దేశ్యంతో రేవంత్ సర్కార్ ఉగాది పర్వదినాన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం (సన్న బియ్యం) పక్కదారి పడుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ బియ్యం అమ్మిన వారి కార్డు రద్దు చేస్తామని, బియ్యం పక్కదారి పట్టించే ప్రయత్నం చేసిన డీలర్ల డీలర్ షిప్‌ను రద్దు చేస్తామని స్వయంగా జిల్లా కలెక్టర్ కఠినంగా ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ పలుచోట్ల ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు ఇటువంటి సంఘటనలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కలెక్టర్ ఆదేశాలను నిజం చేస్తూ కఠినంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. రేషన్ బియ్యం (తినని) అవసరం లేని వారు వాటిని అమ్మకుండా స్వచ్ఛందంగా కార్డును ప్రభుత్వానికి అందిస్తే, మరి కొంతమంది అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరువవుతాయని పలువురు భావిస్తున్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు సన్మానం



ప్రజాపక్షం/ తాండూర్ : ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన తాండూర్ మండలం మాదారం గ్రామానికి చెందిన విద్యార్థి పులగం కిరణ్ , విద్యార్థిని ఇందూరి శృతి లను శుక్రవారం మాదారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ సూరం దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్, పర్వత్ రావు, గుమ్మడి మల్లేష్ ,పుట్ట శ్రీనివాస్, కుశ్నపల్లి లక్ష్మ ణ్, తోట శ్రీనివాస్, రవి , రాజారాం ,చందర్, మల్లేష్, సురేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం యోజన లబ్ధిదారుల ఎంపికపై సమావేశం

**ప్రజాపక్షం / కాసిపేట :** మండల అభివృద్ధి కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ అధ్యక్షతన యువ వికాసం కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ, ఎస్సి, ఎస్టి, బిసి, ఇబిసి, ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ రుణాల లబ్ధిదారుల ఎంపిక కోసం వచ్చిన దరఖాస్తుల సి బిల్లును నాలుగు రోజుల్లో పరిశీలించాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ముఖ్యంగా సింగిల్ ఉమెన్, వితంతువులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అనర్హులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంపిక చేయవద్దని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్, ఎస్సి కార్పొరేషన్ అధికారి దుర్గాప్రసాద్, ఎల్ డిఎం తిరుపతి, బ్యాంక్ మేనేజర్ కైస్ రజా అన్సారి, టిజిబి ముత్యంపల్లి బ్రాంచ్ మేనేజర్ దిలీప్ కుమార్, యూనియన్ బ్యాంక్ దేవాపూర్ బ్రాంచ్ మేనేజర్, యువ వికాస కమిటీ సభ్యులు, ఎంపిడిఓ సత్యనారాయణ సింగ్, ఎంపిఓ షేక్ సబ్జార్ అలీ, రాజీవ్ వికాస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** ఆపరేషన్ సింధూర్‌లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎంఎల్ఏ డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు పాల్గొని స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేసి అనంతరం మహా మృత్యుంజనేయ పఠనం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ తెలంగాణ రాష్ట్రం ఆదేశాల మేరకు భారతదేశ విజయాన్ని, దేశ ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ మన సైన్యానికి మద్దతుగా వారి యుద్ధంలో విజయం సాధించి తిరిగి వచ్చి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కాంక్షిస్తూ ధర్మస్థాపన జరగాలని అనే సంకల్పంతో స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి ఇండియన్ ఆర్మీ సరిహద్దులను కాపాడుతుందని, భారతీయులందరూ వారికి కృతజ్ఞతా భావంతో ఉండాలని కోరారు. భగవంతుని కృప వలన పాకిస్తాన్ పై యుద్ధంలో భారతదేశం సంపూర్ణం వియజం సాధిస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా , బిజెపి జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, జిల్లా సోషన్ మీడియా కన్వీనర్ అమిత్ బిశ్వాస్, భజరంగ్‌దళ్ అధ్యక్షులు శివ గౌడ్, పోలాడి హనుమంత్ రావు, చిలువేరు ప్రవీణ్, మాజీ ఎంపిపి బికాస్ ఘరమి, రణ్వీర్ బిశ్వాస్, లొనారే రవీందర్, హరీష్, తదితరులు పాల్గొన్నారు. భక్తులు దేవాలయ సిబ్బంది, అర్యకులు, తదితరులు పాల్గొన్నారు.

# కోరిన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం సరికాదు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన సమాచారాన్ని ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ హైదర్,జిల్లా అధ్యక్షుడు సీ.హెచ్.వినోద్ కుమార్,జాతీయ మానవ హక్కుల సహాయ సంఘం నిర్మల్ జిల్లా చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు.నిర్మల్ మున్సిపాలిటీకి వస్తున్న సహా దరఖాస్తుల విషయంలో చట్టానికి లోబడి పనిచేయాలని కోరుతూ గురువారం రోజు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై అధికారులకు,ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.సమాచార హక్కు చట్టం 2005 లోని సెక్షన్6(1) ప్రకారం సంబంధిత అధికారులు దరఖాస్తుదారునికి సహకరించాల్సి ఉందన్నారు.దరఖాస్తుదారుడు కోరుతున్న సమాచారం అదే ప్రభుత్వ యంత్రాంగానికి చెందినది కానట్లయితే ఆ దరఖాస్తును పౌర సమాచార అధికారి సంబంధిత ప్రభుత్వ యంత్రాంగానికి సెక్షన్6(3) ప్రకారం పంపించాల్సి ఉంటుందన్నారు.అయితే దరఖాస్తుల తీసుకోకుండా అధికారులు సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఇది చట్ట విరుద్ధమవుతుందని,శిక్షార్హులవుతారని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు అవగాహన పెంచుకొని సక్రమంగా అమలు జరిగేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో స.హా.చట్ట పరిరక్షణ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాదిక్,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టు ప్రయత్నంపై జర్నలిస్టుల ఆగ్రహం



**ప్రజాపక్షం / జన్నారం :** ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా విజయవాడలోని సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి నివాసానికి వెళ్లి భయభ్రాంతులకు గురిచేసిన ఆంధ్రప్రదేశ్ పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియూడబ్ల్యుజె) జిల్లా నాయకులు చిలువేరి నర్సయ్య అన్నారు. నిజాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తున్న జర్నలిస్టులను భయపెట్టి అదుపులో ఉంచాలనే ఏకైక లక్ష్యంతోనే ఎపి పోలీసులు కార్డన్ సెర్చ్ పేరుతో బలవంతంగా ఇంట్లోకి చొరబడి తనిఖీలు చేశారని ఆయన పేర్కొన్నారు. ఆ తనిఖీల్లో ఏమీ లభించకపోయినా, కేవలం రాజకీయ కక్షతోనే సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతోనే ఈ చర్య తీసుకున్నారని ఆయన ఆరోపించారు. పోలీసులు చేసింది తనిఖీ కాదని, దాడిగానే తాము భావిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఏపీ పోలీసుల ఈ చర్యను అన్ని జర్నలిస్టు సంఘాలు ఖండించాయని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టులపై మొదలైన ఈ వేధింపులను తక్షణమే ఆపకపోతే జాతీయ స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టక తప్పదని చిలువేరి నర్సయ్య హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరు నరసయ్య, ప్రధాన కార్యదర్శి లింగన్న గౌడ్, కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు వేణుగోపాల్, లింగన్న, సతీష్, రమేష్, సత్యం, ప్రశాంత్, మహేష్, శివరామకృష్ణ, శంకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ ఇంటిపై పోలీసుల దాడిని ఖండిస్తున్నాం

### టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా ప్రధన కార్యదర్శి వెంక గారి భూమయ్య



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఎలాంటి నోటీసు లేకుండా విజయవాడలోని తెలంగాణ సాక్షి ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డి నివాసానికి వెళ్లి భయభ్రాంతులకు గురిచేసిన ఎపి పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్టు టీయుడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య అన్నారు.టీయుడబ్ల్యూజే ఐజేయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి అనంతరం జిల్లా కలెక్టర్ కు అభిలాష అభినవ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళుతున్న కారణంగా జర్నలిస్టులను భయపెట్టి అదుపులో పెట్టుకోవాలన్న ఏకైక లక్ష్యంతో ఏపీ పోలీసులు కార్డన్ సెర్చ్‌లో భాగంగా బలవంతంగా ఇంట్లో చొరబడి తనిఖీలు చేశారనీ పేర్కొంటూ ఆ తనిఖీల్లో ఏమీ లభించలేకపోయినా కేవలం రాజకీయ కక్షపూరిత కుట్రలో భాగంగానే సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డిని ఇబ్బంది పెట్టాలన్న వ్యూహంలో భాగంగానే తనిఖీలు చేశారన్నారు.పోలీసులను అడ్డుపెట్టుకుని జర్నలిస్టులను,ఎడిటర్లను నియంత్రించుకోవాలనుకోవటం. మతిలేని చర్యగా భావిస్తున్నామనీ అన్నారు.తనిఖీలుగా పేరు చెప్పినా మేం అది దాడిగానే భావిస్తున్నామనీ,ఎపి పోలీసుల తీరుపై అన్ని యూనియన్లు ఖండించాయని అన్నారు.ఏపీలో జర్నలిస్టులపై మొదలైన పోలీస్ వేధింపులు తక్షణమే ఆపకపోతే జాతీయ స్థాయిలో నిరసన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. నిరసనలో టీయుడబ్ల్యూజే ఐజేయు మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కైలాస్,జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మల అశోక్,పూసల పోశెట్టి,సంయుక్త కార్యదర్శులు కే.రాజు,వెణు,ప్రచార కార్యదర్శి రాజేశ్వర్,రాసం శ్రీధర్,డిఎస్ మధు,సాయందర్,శేషగిరి రాజ్,అల్లం అశోక్,మహేష్,మహేష్‌రావు,ఆనంద్,వినోద్,రంజిత్ సాక్షి విలేఖరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఆనెన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ దుర్గం మహేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి బైపిసి, ఎంఇసి, సిఇసి గ్రూపుల్లో గ్రూపునకు 40 చొప్పున 160 మంది సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. పదో తరగతిలో విద్యార్థులు సాధించిన మెరిట్ ఆధారంగా రోస్టర్ ప్రకారం ఎంపిక ఉంటుందన్నారు.దరఖాస్తు చేసేందుకు ఈనెల 20న ముగిస్తుందని, 26న ఎంపిక జాబితా విడుదల చేసి 27 నుంచి 31 తేది వరకు ధ్రువపత్రాలు పరిశీలించి ప్రవేశాలు కల్పిస్తామన్నారు. వందమంది బాలికలకు హాస్టల్ వసతి ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు.

# యుద్ధంలో విజయం సాధించాలని బిజెపి పూజలు



**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** భారత్ పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భారత్ విజయం సాధించాలని, అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని కోరుతూ బెల్లంపల్లిలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో బిజెపి నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి బాపురెడ్డి, ఆలయ చైర్‌పర్సన్ మాసాడి శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి మాట్లాడుతూ పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థలకు చెందిన తీవ్రవాదులు భారత దేశానికి చెందిన హిందువులను ప్రత్యేక లక్ష్యంగా చేసుకుని అమాయకులను వారి కుటుంబ సభ్యుల ముందే విచక్షణా రహితంగా కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, నాయకులు గోవర్ధన్, శ్రావణ్ కుమార్, ఆలయ మాజీ డైరెక్టర్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవ్వాలని అడెల్లి ఆలయంలో పూజలు..

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న ధర్మ ముద్ధంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలని భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆలయ చైర్మన్ సింగం బోజ గౌడ్ ధర్మకర్త మారుతి ఆలయ సిబ్బంది అడెల్లి పోచమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ చైర్మన్ భోజ గౌడ్ ధర్మకర్త మారుతీలు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరం ఇప్పుడు ఒక సైనికుల్లా పని చేయాలని ఏకతాటిపై నిలిచి దేశానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయం నూతన విగ్రహ ప్రతిష్ఠ

### మాజీ దేవాదాయ శాఖ మంత్రి ఐకె రెడ్డి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ మండలంలోని భాగ్యనగర్ గ్రామంలో శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి శుక్రవారం రోజు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు.వేద పండితులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఆలయ నిర్మాణానికి 45 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు.నిర్మల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ఆలయాలను దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అభివృద్ధి చేసినట్లు తెలిపారు.అనంతరం ఐకె రెడ్డిని శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రామేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీపీ,భుమన్న మాజీ సర్పంచ్,డా.స్వర్ణ,రాజు మాజీ సర్పంచ్ శ్రీకాంత్ మాజీ కౌన్సిలర్,పాకాల రామచందర్,శ్రీకాంత్ యాదవ్,అనుముల భాస్కర్,నిగులపు సంజీవ్,వినయ్,టెంపుల్ మెంబెర్స్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైనికులకు మద్దతుగా రామకోటి ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/గజ్వేల్: ఆపరేషన్ సింధూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యం పాకిస్తాన్ పై విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ శుక్రవారం శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద శ్రీ సీతారాముల వారికి లిఖిత శ్రీరామనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ సైన్యానికి మద్దతుగా పూజలు నిర్వహించాలని దేవాదయశాఖ స్పష్టం చేయడంతో పూజలు చేసినట్లు స్పష్టం చేశారు. ప్రతి సైనికుడు వీరోచితంగా పోరాడి పాకిస్తాన్ పై విజయం సాధించాలని, ఆపరేషన్ సింధూర్ 2 విజయం తప్పకుండ సాధిస్తుందని చెప్పారు. భారత్ ఎదురులేని శక్తిగా ఎదుగుతుందని, అయితే పాక్ ఉగ్రమూకలను ప్రోత్సహించి వారి గోతిని వారే తవ్వుకున్నారని వివరించారు.

# ఐఎన్‌టియుసి ఫెడరేషన్ బలోపేతానికి కృష్ణ

ప్రజాపక్షం/నర్సాపూర్: ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా త్వరలోనే,ఐఎన్ టియుసి ఫెడరేషన్ కమిటీలను, ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా, గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నామని,ఐఎన్ టియుసి ఫెడరేషన్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఎర్ర రాజశేఖర్ గౌడ్ తెలిపారు. గురువారం నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజా సంక్షేమం కోసం గ్రామ మండల జిల్లా స్థాయి లో, ఐఎన్ టియుసి ఫెడరేషన్ ను బలోపేతం చేసేలా కమిటీలు ఏర్పాటు చేసి, ప్రజల భాగస్వామ్యంతో కలిసి ముందుకు సాగుతామని అన్నారు. ఐఎన్‌టియుసి ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# ఘనంగా వాసవి మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ కన్యక పరమేశ్వరి నూతన ఆలయం లో శ్రీ కన్యక పరమేశ్వరి వాసవి మాత విగ్రహ ప్రతిష్ట వేద పండితుల చేత పూజలు నిర్వహించి శుక్రవారం అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి తో పాటు పలువురు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు శ్రీధర్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, జ్ఞానేశ్వర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో శుక్రవారం రోజున మల్లారెడ్డి హాస్పిటల్, సూరారం వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించుట జరిగింది. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, జ్వరం, మోకాళ్ల నొప్పులు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, వైద్యులు డాక్టర్ బి.రాజీవ్, డి.సంజయ్ రెడ్డి, హాస్పిటల్ మేనేజర్ మహమూద్, మార్కెటింగ్ ఇంచార్జీ (పిఆర్ఓ) సాయి కుమార్, గాయత్రి, పావని, నందిని,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన నిర్మాణానికి మూడు ఎకరాల స్థలం

రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు డిబిఎఫ్ వినతి



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి: దశాబ్దాలుగా జిల్లా కేంద్రంగా కొనసాగుతున్న మెదక్ పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి మూడు ఎకరాల స్థలం కేటాయించాలని దళిత బహుజన ఫ్రంట్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం మెదక్ లో పర్యటించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్,జిల్లా కార్యదర్శి హన్మ కొండ దయాసాగర్ లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ నేతలు మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లా కు జిల్లా కేంద్రంగా కొనసాగిన మెదక్ లో అంబేద్కర్ భవనం నిర్మించకపోవడంతగదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా భూమి కేటాయింపు కు సర్వే పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం మూడు ఎకరాల భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా భవన నిర్మాణానికి మరో కోటి రూపాయల నిధులను విడుదల చేసి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపాదికన చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని అన్నారు.

# చిరువ్యాపారులను నిలువునా దోచుకుంటున్న గుత్తేదారులు

ప్రజాపక్షం / హుస్నాబాద్ : హుస్నాబాద్ శుక్రవారం వార సంతలో గుత్తేదారులు చిరువ్యాపారుల నుండి వారి ఇష్టం వచ్చినఅందినంత దోచుకుంటున్న మున్సిపల్ అధికారుల మాత్రం పట్టించుకోకుండ చోద్యం చుస్తున్నరని వారిని కంట్రోల్ చేయకుంటే వార సంతో వ్యాపారులతో కలిసి ఆందోళ చేస్తామని బిఆర్ ఎస్ అధికారప్రతినిధి కార్మిక సంఘాల గౌరవఅధ్యక్షుడు ఐలేని మల్లికార్జున్‌రెడ్డి హెచ్చరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది తక్కువ వెసి అంగడిని దక్కించుకున్న గుత్తెదారులు మాత్రం గత ధరలను వసూల్ చేస్తున్న అధికారుల ఎందుకు నోరు మెదపడం లేని ప్రశ్నించారు. ఈ ఏడాది కంటే తక్కువ టెండరు పట్టిన ఎక్కువ వసూల్ చేస్తున్న అధికారుల ఎందుకు పట్టించుకోవం లేని అధికారులు ,పాలకుల కుమ్మకై పేదోడిని దోచుకుంటున్నారని ఆరోపించారు. హుస్నాబాద్ వార సంత లో అత్యధిక రెవెన్యూ వచ్చిన అధికారుల గెత్తెదారులతో కలిసి వారి దోపిడికి సహకరిస్తున్నట్లు కనిపిస్తుందని ఆరోపించారు. ఇంత అదాయం వచ్చిన సంతకు వచ్చె వారికి కనీసం సౌకర్యాలు ,నీళ్ల బాతురూంలు చలువపందిల్లు లేకపోవడం వ్యాపారస్తులు ఇబ్బంది పడుచున్నారని అన్నారు. చిరువ్యాపారులకు కనీస సౌకర్యలు కల్పించి అధిక ధరలను తగ్గించకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# సిఎం రిలీఫ్ అండ్ చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/నిజాంపేట్: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంగా మారిందని నిజాంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,అన్నారు. ఈ మేరకు మండల కేంద్రానికి చెందిన వంజరి గీత కు 26 వేలు, గరుగుల సుధాకర్ కు 16,500 సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను అందించారు. అలాగే చల్మెడ గ్రామంలో బొమ్మన నాగలక్ష్మి కి 16 వేల సీఎం రిలీఫ్ అని చెక్కును చెప్పేట ముత్యం రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, జిట్టి చల్మెడ ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి, మారుతి, మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ, శ్రీకాంత్ గౌడ్, రాజు నాయక్, ఆలయ డైరెక్టర్లు బాజా రమేష్, సంగెపు నారాయణ, బొమ్మన బిక్షపతి, స్వామి, ఆకుల సిద్ధరాములు, బాజా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మూడు కేసుల్లో 3,315 కేజీల గంజాయి పట్టివేత



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: సంగారెడ్డి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మూడుకేసులు నమోదు చేసి 3,315 కేజీల గంజాయి ముగ్గురు వ్యక్తులను మూడు బైకులను స్వాదీనం చేసుకున్నారు. 1,500 కేజీల గంజాయి కేసులో ఎస్సార్ నగర్‌కు చెందినటువంటి సందీప్ ను అరెస్ట్ చేసి అతడి వద్దన ఉన్నటువంటి స్కూటీనిసెల్ ఫోన్లు స్వాదీనం చేసుకునారు. బీరం గూడకు చెందినటువంటి ఆసయకుమార్, శ్రీకాంత్ వద్ద 1200 కేజీల గంజాయిని పట్టుకొని వారి వద్ద ఉన్నటువంటి బైకును రెండు సెల్ఫోన్లను స్వాదీనంచేసుకున్నారు. మరో కేసులో 615 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. అతడి వద్ద ఉన్నటువంటి బైకును కూడ స్వాదీనం చేసుకున్నారు. ఈ మూడు కేసుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి సంగారెడ్డి, పోలీసులకు గంజాయితోపాటు అప్పగించారు. గంజాయి పట్టుకున్నటువంటి దాడుల్లో వీణారెడ్డి, బి.గాంధీ సిఐలో అనిల్ యాదయ్య, ఎస్ఐలు ప్రహ్లాద్ కరీం యాదయ్య,, గోపాల్ రామరావు ఉమా మల్లయ్య కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. మూడు చోట్ల గంజాయిని పట్టుకున్నటువంటి సంగారెడ్డి ఎక్సైజ్ శాఖ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ సానవాజ్ ఖాసీం మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ హరికిషన్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిలు అభినందించారు.

# ఫోటోలు వీడియోలు తీయొద్దు

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో పలు సోషల్ మీడియా గ్రూపుల్లో భారత మిలటరీ, భారత ప్రభుత్వం, తరపున ఒక ప్రకటన విడుదల చేశారు.
మీ మీ గ్రామాలలో భారత సైనిక దళాలు కానీ, నాలుక దళాలు కానీ, రైళ్లలో, బస్సుల్లో, వెళుతుంటే ఎవరు ఫోటోలు వీడియో తీయకూడదు అని రీల్స్ చేయకూడదని సోషల్ మీడియాలో పెట్టకూడదని అలా చేస్తే మీకు తెలియకుండానే శత్రుదేశానికి సహకరించినట్టు అవుతుందని, దేశంపై అభిమానం ఉన్న భక్తి భావం ఉన్న దేశ ప్రజల రక్షణ కోసం ఎవరు ఇలాంటి చర్యలకు పాలు పడ కూడదంటూ ప్రకటనలు విడుదల చేశారు. ఈ ప్రకటనలు పలు సోషల్ మీడియా గ్రూపుల్లో చెక్కర్లు కొడుతున్నది.

# భారత త్రివిధ దళాలు జయభేరి మోగించాలని పూజలు



ప్రజాపక్షం/శివ్వంపేట : భారత్‌పాక్ సరిహద్దులో జరుగుతున్న ఆపరేషన్ సింధూర్‌లో భారత త్రివిధ దళాలు జయబేరి మోగించాలని మండలంలోని చిన్నగొట్టిముక్క చాకరిమెట్ల ఆంజనేయస్వామి దేవాలయంలో దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు నర్సాపూర్ అయ్యప్పమారుతి క్షాత్‌స్టోర్ సహకారంతో హనుమత్ ఉపాసకులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్‌స్వామిజి సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి శతఘట్టాభిషేకం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం జైభారత్... జై హింద్ అంటూ పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, ఈఓ సార శ్రీనివాస్, భక్తులు ఉన్నారు.

# విగ్రహప్రతిష్ఠకు రూ. 51వేల విరాళం..

ప్రజాపక్షం/శివ్వంపేట: శివ్వంపేట మండలం గూడురు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీగురుపీఠంలో శ్రీదత్తాత్రేయమహాస్వామి, శ్రీషిరిడిసాయిబాబా విగ్రహాల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి హైదరాబాద్‌కు చెందిన సెంచరీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాల్ రూ. 51వేల విరాళాన్ని అందజేసినట్లు శ్రీగురుపీఠం చైర్మన్ శివకుమార్‌గౌడ్ తెలిపారు. విరాళాన్ని అందించిన డాక్టర్ వేణుగోపాల్‌ను శ్రీగురుపీఠం ట్రస్టు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మేనేజర్ పోస్టులకు దరఖస్తుల ఆహ్వానం

దరఖాస్తు చివరితేది. ఈ నెల 10

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా పారిశ్రామిక రంగ అభివృద్ధికి ఒప్పంద పద్ధతిలో మేనేజర్ అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈడీసీ మేనేజర్ అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు చిన్న మధ్య తరహా పరిశ్రమల సంస్థ ద్వారా కేటాయించబడ్డాయి. దరఖాస్తు చివరి తేది ఈ నెల 10 వెబ్సైట్ wwwnimsme.gov.in ,ఫోన్ నెంబర్ 8297384192 ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.